9న అన్నదాత పోరు : జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ నెల 9న పట్టణంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య తెలిపారు. ఆదివారం స్థానిక కళ్యాణమండపంలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై వైసిపి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి, డా.కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అణచివేత పోరాటానికి మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ సూచనలు మేరకు ఈ నెల 9వ తేదీన నరసన్నపేట పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ నుండి స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వరకూ జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి, తహాశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాత పోరు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, జలుమూరు ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, వైసి పి నాయకులు, కరిమి రాజేశ్వరరావు, బగ్గు రామకృష్ణ, ముద్దాడ బైరాగినాయుడు, రాజాపు అప్పన్న, పాగోటి రాజా రావు, కనపల శేఖర్‌రావు, ధర్మాన జగన్మోహన్‌రావు, బగ్గు రమణయ్య, సురంగి నర్సింగరావు, దండి జయప్రకాష్, వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, రఘుపాత్రుని శ్రీధర్, పాగోటి భరత్, బుద్ధల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులపై ఆందోళన వద్దు

వెలుగు ఏపిఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర-మందస: ఖరీఫ్ కాలంలో వరి పంట సాగు చేస్తున్న రైతాంగానికి యూరియా లభ్యత పై అనవసరమైన ఆందోళన వద్దు అని రైతులకు సరైన అవగాహనే ముద్దు అని మందస వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. వరి పండిస్తున్న మహిళా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలం లోహరిబంధ సచివాలయం పరిధిలో గల మహిళా రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి సాగు విస్తీర్ణంకు శాస్త్రీయ పద్ధతిలో ఉపయోగించడానికి సరిపడే యూరియా నిల్వలు జిల్లాలోనే నిల్వ ఉన్నట్లు జిల్లా అధికార యంత్రాంగం సూచనలను అర్థం చేసుకోవాలనివివరించారు. ఒక ఎకరా వరి పొలంనకు 25 కిలోలు యూరియా ఒక మోతాదులో వేయడానికి సరిపోతుందని అవగాహన కల్పించారు. 3పర్యాయాలు ఎకరాకు 75 కిలోలు చొప్పున రైతులు అందరికీ విడతలు వారిగా రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్లు ద్వారా స్థానిక సచివాలయం రెవిన్యూ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ల సహకారంతో రైతులు అందరికీ కూపన్లు ఇచ్చి వారికి అవసరమైనన యూరియా అందించే ప్రణాళికతో జిల్లా యంత్రాంగం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే 9121863788 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏ. రాజేశ్వరి, క్లస్టర్ కోఆర్డినేటర్లు మంగమ్మ,ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులను సత్కరించిన విద్యార్థులు

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్నను, ఆ పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయు దినోత్సవం సం దర్భంగా పాఠశాలలో ఆవరణలో గల జాతీయ నాయకు లు రాధాకృష్ణన్, గాంధీ, అబ్దుల్ కలాం, వివేకానంద, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు ప్రధానోపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఉపాధ్యాయులతో పాటు పాటు సిబ్బంది 22 మందిని విద్యార్థు లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీని వాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధరరాజు, రాము, ఉమ, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మణమూర్తి, నారాయణరావు డి.శ్రీనివాసరావు, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి ని పాల్గొన్నారు.

విక్రాంత్ కు పాతపట్నం నియోజకవర్గ అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కు పాత పట్నం, పాలకొండ నియోజకవర్గాల కు కార్యదర్శి గా నియమించింది. ఎమ్మెల్సీ విక్రాంత్ పార్టీ కేంద్ర కార్యాలయం ను సమన్వయము చేసుకుంటూ పార్టీ సమన్వయ కర్తలు కు సహాయకారిగా వ్యవహరించి పార్టీ బలోపేతం నకు కృషి చేస్తారు. పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి గా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గం లో వైసీపీ బలోపేతం నకు అహర్నిశలు శ్రామిస్తున్నారు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తమ్ముడే పాలవలస విక్రాంత్. విక్రాంత్ నియామకం పట్ల నియోజకవర్గం లో ని వైసీపీ నాయకులు కార్యకర్తలు వై ఎస్ ఆర్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హిరమండలం వై సీ పీ నాయకులు వై ఎస్ ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందవరం వెంకట్ సురేష్, మండలవైసీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వై స్ ఎంపీపీ వంగపల్ల సావిత్రి చిన్నారావు ఎంపీటీసీ బేవర గంగాధర్, శిమ్మ తేజ, నక్క ఆనంద్, రాడ లక్ష్మి నారాయణ, మీసాల శంకర్ రావు, లోలుగు లక్ష్మణరావు, గడియా సుదీర్, పుప్పాల మురళి జోగి శ్రీనివాస్, వంజరాపు చిరంజీవి పొట్నూరు సింహచలం, మామిడి గంగాధర్, రెడ్డి ఢిల్లే శ్వరరావు, వెలమల బాలరాజు, చందు సమేనా కృష్ణ, వాకాడ రాజారావు, తమాడ రామారావు, మీసాల భాస్కర్ రావు, మీసాల రామారావు, ఎంపీటీసీ లుక లాపు సావిత్రి, ఎల్ ప్రసాద్ రావు, హర్షమ్ వ్యక్తం చేశారు.

రజకుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా పనిచేస్తాం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: విశాఖపట్నం వుడా చిల్డ్రన్ థియేటర్లో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రజక ఆకాంక్ష సభలో వారి ఆహ్వానం మేరకు ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సోదర సోదరిమణులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రజక సామాజిక వర్గం కోసం అనేక పథకాలను అందిస్తుందని, ప్రధా నమంత్రి నరేంద్రమోడీ విశ్వకర్మ యోజన ద్వారా చేయూత అందిస్తున్నారని, ఏవైతే రజక సామాజిక వర్గం ఆశిస్తుందో ఆ ఆకాంక్ష లను చట్టసభలో ప్రస్తావించి నేరెవర్చే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే లు విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, గల్లా మాధవి ,రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, గండి బాబ్జి, కోన తాతారావు పరుస రామరాజు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్ కళాశాలకు ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంక్

విశాలాంధ్ర-టెక్కలి: మండల సమీపంలోని ఐటమ్ ఇంజనీరింగ్ కళా శాలకు జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ లో 201 నుంచి 300 బాండ్ ర్యాంకింగ్ గా మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఇండియా ధర్మేంద్ర ప్రదాన ప్రక టించినట్లు కళాశాల డైరెక్టర్ వివి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 20 25కు సంబంధించి, విభజించిన ర్యాంకుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వచ్చి న మూడు కళాశాలలో ఐతమ్ కళాశాల కూడా ఉందన్నారు. రాష్ట్రం లో నున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎని మిది కళాశాలలు ఈ ర్యాంకింగ్‌లలో ఉండగా, అం దులో ఐతమ్ కళాశాల ఒకటని తెలిపారు. కళాశాలలోని నిష్ణాతులైన అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిభ, ఉపాధి అవకాశాలు, అధ్యాపకుల పరిశోధనలు, ఆధునిక ల్యాబ్ సదుపాయాల ప్రాతిపదికన ఈ ర్యాం కింగ్ లు ఎంపిక చేస్తారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా 1584 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో ఉత్తమ ర్యాంకు ఐతమ్ కళాశాలకు దక్కడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నా రు. ఆనందాన్ని వ్యక్తం చేసిన వారిలో డైరెక్టర్ తోపాటు కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, కోశాధికారి టి.నాగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావులు తదితరులు ఉన్నారు.

ఎరువుల బ్లాక్ మార్కెట్ పై 9న టెక్కలిలో అన్నదాత పోరు

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్ర మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఈనెల 9న టెక్కలి రెవిన్యూ డివిజన్‌లో ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండలవైఎ స్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం హిర మండలం బ్యారేజ్ సెంటర్ జంక్షన్ వద్దవాల్ పోస్టర్ను రిలీజ్ విడుదల చేసారు. ఈ సంద ర్భంగా మీసాల రామకృష్ణ మాట్లాడు చూ అవసరమైన అన్ని ఎరువులు ను రైతులు కువెంటనే పంపిణి చేయాలని బ్లాక్ మార్కెట్ ను నియంత్రణ చేయాలని ఎరువు లను పక్క త్రోవ పట్టిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని పండిస్తున్న పంటలు కు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పోస్టర్ రిలీజ్ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ ప్రతి నిధి వంగపల్లి చిన్నారావు, మాజీ జడ్పిటిసి ప్రతినిధి లోలుగు లక్ష్మణ రావు, సర్పంచ్ లు ముకళ్ల చిన్నయ్య, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు గొర్లె తిరుపతి రావు, మీసాల శం కర్ రావు, శిమ్మ తేజ, స్వర రావు జోగి శ్రీనివాస్ నక్క ఆనంద్ రాడ లక్ష్మీనారాయణ ఉంగటి మన్మథ రావు, పోలాకి నరేష్ ధర్మాన యోగి వాకాడ రాజారావు, పుప్పాల మురళి, సదాశివుని రామ్ శంకర్, బేవర్ సోమేశ్, సుంకర మురళి, కెలం నర్సింహా మూర్తి, వాకడ రెడ్డి బత్తుల భవాని శంకర్ పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన వద్దు

- జిల్లాలో అందుబాటులో 1600 మెట్రిక్ టన్నుల యూరియా
- మరో వారం రోజుల్లో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాక
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, జిల్లా లో ప్రస్తుతం 1600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం వెల్లడించారు. మరో వారం రోజుల్లో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. తదుపరి విడత ఎరువులు వచ్చే అంచనా తేదీని గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేయ నున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఆందోళన చేందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి 1 ఎకరా భూమికి యూరియా 3 మోతాదులుగా వినియోగించాలన్నారు. ఒక్కో మోతాదుకు 25 కిలోల చొప్పున యూరియా సరఫరా చేయడబడుతోందని తెలిపారు. యూరియా 3 విడతలుగా సరఫరా జరుగుతుందని వివరించారు. (వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రీయ సిఫార్సుల ప్రకారం). శాస్త్రీయంగా వినియోగించుట వలన జిల్లాలో ఎటువంటి తెగుళ్ల దాడి ఉండదన్నారు. రైతు సేవా కేంద్రాలు, పిఏసిఎస్, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. రైతులకు ఈ సంస్థల ద్వారా ఎరువులు చేరేలా చేయడం జిల్లా యంత్రాంగం బాధ్యతన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, తగినంత మోతాదులో వినియోగించేందుకు యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు 9121863788 నెంబర్ ను సంప్రదించవచ్చు.

బాలికల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: బాలికల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. చిన్న వయసులోనే వారికి సరైన పరీక్షలు, అవగాహన కల్పిస్తే రేపటి తరాలు ఆరోగ్యవంతంగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని బాలికల హాస్టల్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో కలెక్టర్ పాల్గొన్నారు. శ్రీకాకుళం ప్రసూతి, గైనకాలజిస్టుల సంఘం - ఫ్రీమాసన్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయు క్తంగా చేపట్టిన పి-4 కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిబిరంలో 98 మంది బాలికలకు అనీమియా స్క్రీనింగ్, రక్తగ్రూప్ పరీక్షలు, గైనకాలజి వైద్యపరీక్షలు, బాడీ మాస్ ఇండెక్స్ రికార్డింగ్ నిర్వహించారు. అదనంగా వ్యక్తిగత శుభ్రత, పీరియడ్స్ సమయంలో శుభ్రతపై నిపుణులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం హాస్టల్ బాలికలకు ఉచిత సానిటరీ న్యాప్కిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ పి-4 కార్యక్రమం ద్వారా వచ్చే ఆరు నెలల్లో జిల్లాలోని 75 రెసిడెన్షియల్ హాస్టళ్లలో 12 వేల మంది బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నామని, ఈ క్రమంలో 130 మంది గైనకాలజిస్టులు సేవలు అందిస్తారని నిర్వాహకులు తెలిపారు. డీఎంహెచ్‌ఓ అనిత, డి సి హెచ్ ఎస్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, గైనిక్ విభాగ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ అరవింద్, డాక్టర్ పార్వతీ, డాక్టర్ హారిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ సి వసతి గృహంలో కలెక్టర్, ఎమ్మెల్యే చేతులమీదుగా మొక్కలు నాటారు.

వసతుల కల్పన తరువాతే లబ్ధిదారులకు ఇల్లు

- టిడ్కో ఇల్లు పరిశీలనలో ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇల్లు అన్ని వసతులు కల్పించిన తరువాతే లబ్ధిదారులకు అందజేస్తామ ని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆది వారం జగ్గు శాస్త్రి పేట వద్ద ఉన్న టిడ్కో ఇళ్ళు పరిశీలనాలో భాగంగా కాలనీకి అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పిం చాలని అన్నారు. మూడు కేటగిరీలో 528 ఇల్లు ఉన్నాయని అలాగే 11 బ్లాకులు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్లాకుల మధ్య రోడ్లు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. బ్లాకుల నిర్మాణంలో గత వైసిపి పాలకులు నిధులు మంజూరు చేయక శిధిల పరిస్థితి ఏర్పడ్డా యని వాటిని పూర్తిస్థాయిలో మరమ్మ తులు చేస్తే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. 2017 సమ యంలో ఎవరికైతే కేటాయించామో 528 లబ్ధిదారుల కి మా త్రమే వాటిని కేటాయిస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన త్రాగునీరు, రహదారులు అన్ని వసతులు సమకూర్చిన తరు వాతే ప్రభుత్వం హ్యాండ్ ఓవర్ చేసుకుంటుందని త్వరిత గతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఆయనతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత సాగర్, పట్టణ పార్టీ అధ్య క్షులు సంపద రావు మురళీధర్ రావు, మొదలవలస హర్ష వర్ధన్, టిడిపి నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

బ్రహ్మ కమలాన్ని తలపించే క్వీన్ ఆఫ్ నైట్ పుష్పం.

విశాలాంధ్ర-కవిటి: అచ్చం బ్రహ్మ కమలం పుష్పాన్ని తల పించే క్వీన్ ఆఫ్ నైట్ పుష్పం పొందల ప్రసాద్ బాబు ఇంటి ఆవరణంలో శనివారం రాత్రి వికసించింది. రాత్రి సమ యం అయినప్పటికీ ఈ పు ష్పాన్ని స్థానికులు ఉత్సాహంగా తిలకించారు. ఈ సందర్భంగా ప్రసా ద్ బాబు మాట్లాడుతూ హిమాలయాల్లో కనిపించే బ్రహ్మకమలం వేరు, తన ఇంటి ఆవరణంలో వికసించే పుష్పం కాక్టస్ మొక్క జాతికి చెందినదని దీనిని నైట్ క్వీన్ పుష్పంగా పిలుస్తారని తెలిపారు.దీని శాస్త్రీయ నామం ఎపిఫైల్లం ఆక్సిపెటాలంగా పిలుస్తారని తెలిపారు. మొక్క నాటిన రెండు లేదా మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వేసవి ఆఖర్లో లేదా వర్షాకాలం ప్రారంభంలో పూలు పూస్తూనే ఉంటుంది తెలిపారు.

ఎంపిపి పరామర్శలు

విశాలాంధ్ర-సోంపేట:కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలు కవిటి, కంచిలి మండలాల్లో పలు కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. కవిటి మండలం బొరివంక పంచాయతీ సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ మాతృమూర్తి నారాయణమ్మ (76) ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. చండిపుట్టుగ గ్రామంలో వైసీపీ నేత గొనప తిరుపతిరావు మాతృమూర్తి లక్ష్మమ్మ (82) మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి మృతుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. ఆయనతో పాటు వైసీపీ నేతలు దుర్గాశి ధర్మారావు, బెందాళం శోభన్‌బాబు, కొనపల సురేష్, దుద్ది సతీష్, బొర్ర రమేష్ తదితరులు ఉన్నారు.

యూరియా మితం-పంటకు హితం

విశాలాంధ్ర-రణస్థలం: మండలం లో ఉన్న రైతు సేవా కేంద్రం ల్లో యూరియా పంపిణీ కార్యక్రమం ను వ్యవసాయ అధికారి డి.విజయ్ భాస్కర్ ఆదివారం పర్యవేక్షించి, కూపన్ విధానం లో ఎరువులు పంపిణి జరిగే విధంగా రైతులు కూడా సహకరించాలని సూచించారు. యూరియా ని వరిలో ఒక పంట కాలంలో 75కెజీలు, 25కెజీ చొప్పున మూడు దఫలుగా వేయాలి, మొక్కజొన్న లో 150కెజీ 50కెజీ చొప్పున మూడు దఫలుగా వేయాలని వ్యవసాయ అధికారి రైతులు కి సూచించారు. వేల్పూరాయి, వల్లభరావుపేట, బంటుపల్లి రైతు సేవా కేంద్రంల్లో యూరియా పంపిణీ జరుగుతుంది. మరియు ప్రైవేట్ షాప్‌ల్లో ఉన్న యూరియా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో పంపిణి చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి వాం ు రైతులకు వివరింరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ సిబ్బంది, ఏఈవో రాజశేఖర్, వీఏఏలు, వీఆర్‌వోలు, డీఏ. మహిళ పోలీసు, రైతులు పాల్గొన్నారు.

'ముంజూరు కవితా సంకలనానికి విశిష్ట ఆదరణ'

ఎస్‌బీటీ ఫౌండర్ దుప్పల రవికుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ముంజూరు కవితా సంకలనానికి విశిష్టమైన ఆదరణ లభించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని శ్రీకాకుళం బుక్ ట్రస్ట్(ఎస్.బి.టి) వ్యవస్థాపకులు దుప్పల రవికుమార్ అన్నారు. ఆదివారం తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో స్థానిక కిల్లాన కాంప్లెక్స్ లో నిర్వహించిన "ముంజూరు"కవితా సంకలనం పరిచయ కార్యక్రమంలో దుప్పల పాల్గొని మాట్లాడారు. విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో అలరారుతున్న కళింగ సీమ కవుల కవితా గానమే ముంజూరు కవితా సంకలనమని పేర్కొన్నారు.దీనికి అనుబంధంగా ఉన్న రచయితల డైరెక్టరీ ప్రయోజనకరంగా ఉం టుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. తెరవే అధ్యక్ష, కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు,రఘుపాత్రుని వేంకటరమణ మూర్తి మాట్లాడుతూ ముంజూరు కవితా సంకలనం ఓ కొత్త ఒరవడిని సృష్టించిందన్నారు. కళింగ సీమలోని 72మంది రచయితలకు స్థానం కల్పించడంతో పాటు సింహం భాగం రచయితలు ప్రాంతీయ మాండలికంలో కవితలు రాయడం వినూత్న పరిణామంగా భావిం చవచ్చునని కితాబిచ్చారు. ఉత్తరావల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ పుస్తక రచయిత్రి లలితారెడ్డి మాట్లాడుతూ సిక్కోలు బుక్ ట్రస్ట్ సహకారంతో అతి తక్కువ ధరలకే పుస్తకాలు ముద్రితం కావడం హర్షదాయకమని,ఈ అవకాశాన్ని ఇప్పటికే తనతో పాటు ఎందరో రచయితలు వినియోగించుకున్నారన్నారు.ముంజూరు పుస్తక రచనలో భాగస్వామ్యులైన తెరవే సభ్యులు ఆర్.వి.రమణ మూర్తి, బి.మోహన్ గాంధీ, జంధ్యాల శరత్ బాబు, వాండ్రంగి కొండలరావు, లలితా రెడ్డి, ఎల్.సత్యానంద్, డి.చిరంజీవి,`కె.సత్యం తదితరులను సమావేశం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సమావేశంలో యథా విధిగా స్వీయ కవితా గానాన్ని నిర్వహిం చారు, జంధ్యాల శరత్ బాబు,వత్తి సుమతి,కిల్లాన శ్రీనివాసరావు,తెప్పల కృష్ణమూర్తి, చింతాడ కృష్ణారావు,వాడాడ శ్రీనివాస రావు,కె.పేర్రాజు, వాడాడ శ్రీనివాసరావు,నిక్కు అప్పన్న,ఇద్దిపాపయ్య, పి.వి.దుర్గాప్రసాద్, డా.ఎం. ఉపేంద్రశర్మ,ఐ. ఎన్.డి.ప్రసాద్, టి.ఎర్రమ్మ, బి.ఉమామహేశ్వరరావు, సోదవరపు ఈశ్వరరావు, తదితరులు స్వీయ కవితా గానం చేశారు.ముఖ్య అతిథి సిక్కోలు బుక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దుప్పల రవికుమార్, విశ్రాంత డెప్యూటీ కలెక్టర్ తులాల సవరమ్మతో పాటు పలువురు రచయితలను ఇదే వేదికపై హర్షధ్వానాల మధ్య తెరవే సత్కరించింది.

పార్టీ కోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పార్టీ కోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలికి చెందిన సీనియ ర్ నాయకులు బగాది శేషగిరిరావును ఇటీవల ప్రభుత్వం కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్, డైరెక్టర్లు టెక్కలి మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు గౌరవ మంత్రి వర్యులను మర్యాద పూర్వకంగా కలిసారు. తమకు సముచిత స్థానం కల్పించి నందుకు మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సందర్భంగా మంత్రివర్యులుమాట్లాడుతూ తెలుగదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసేవారికి మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. టెక్కలి మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళామనులారా కదిలిరండి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: కూన రవికుమార్ ఆధ్వర్యంలో సోమ వారం జరగబోయే స్త్రీ శక్తి కార్యక్రమానికి తెలుగు మహిళా కార్యకర్తలు తరలిరావాలని సరుబుజ్జిలి మండల తెలుగు మహిళా అధ్య క్షులు కోర్ను జగన్మోహిణి కోరారు. మండలంలోని, డ్వాక్రా మహి ళలు, కార్యకర్తలు, మహిళా సాధికార సభ్యులు తో చరవాణి ద్వారా మాట్లాడరూ. మహిళలను రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గారెంటీలలో ఒక్కటైన ఉచిత ప్రభుత్వ బస్సు సౌకర్యం పథకాన్ని విజయవం తం గా అములు చేసినందున, ఈ పథకాన్ని విజయవంతంగా ముందు కు నడిపించేందుకు ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి పథకాన్ని విజయవం తం చేయాలనీ అన్నారు.

సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-శ్రీకాకుళం: అర సవిల్లి శ్రీ సూర్యనారా యణ స్వామి వారిని ఆది వారం ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నా రు. ఈ సందర్భం గా స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆలయ అ ర్చకులు మంత్రికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

ఉచిత కంటి ఆపరేషన్‌కు 45 మంది ఎంపిక

విశాలాంధ్ర-పోలాకి: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో, పోలాకి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య నిపుణులు సాంబశి వరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వ హించారు. ఈ మేరకు శిబిరంలో 100 మందికి కంటి వైద్య పరీక్ష లు చేయగా 45.మందికి కంటి ఆపరేషన్ అవసరనిమిత్తం వైజాగ్ శం కర్ ఫౌండేషన్‌కి పంపించినట్లు కంటి వైద్య నిపుణులు సాంబ శివరావు తెలిపారు. ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య సిబ్బంది దీపక్, అనిత క్యాంప్ మేనేజర్ అప్పలరాజు, క్యాం పు కోఆర్డినేటర్ సాయి కుమారు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామారావు వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం సిలగాం పంచాయతీలోని గుజ్జుపుట్టుగ గ్రామంలో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న మురపాల దుర్గారావుకు ఆదివారం ఎమ్మెల్సీ నర్తు రామా రావు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సిలగాం గ్రామస్తులు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గారావుకు మరింత మంది దాతలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొ న్నారు.

వేలం పాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న లోకేష్ మిత్ర బృందం

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంనగర్ అసోసియేషన్‌కు చెందిన కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినాయకుని లడ్డుకు నిర్వహించిన వేలం పాటలో రికార్డు స్థాయిలో రూ.1,61,000చెల్లించి, కాలనీకి చెందిన నక్క లోకేశ్వరరావు(లోకేష్)తో పాటు ఆయన మిత్ర బృందం, తంగుడు శాంతారావు, నారాయణశెట్టి విశ్వేశ్వరరావు(గాయిత్రి విసు), తంగుడు శ్రీనివాసరావు, పొట్నూరు నాగరాజుతో పాటు శ్రీరాంనగర్ యూత్ సభ్యులు లడ్డు దక్కించుకున్నారు. గత 14సంవత్సరాల నుండి శ్రీరాంనగర్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నా, అత్యధిక ధరకు లడ్డును వేలంపాటలో చేజిక్కించుకోవటం ఇదే ప్రథమం. అనంతరం రిటైర్డ్ ఆయిన ఉపాధ్యాయులు, కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు, టేకి సాంబమూర్తి, జె.కృష్ణమూర్తి, చింతు వాసుదేవరావు, బోయిన స్రవంతి, కూన దుర్గాభవాని(భాను) తదితరులకు ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీకి చెందిన ప్రజలందరూ పాల్గొన్నారు.

అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతం చేయండి

వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎరువుల బ్లాక్ మార్కెట్ పై "అన్నదాత పోరు", రైతన్నకు బాసటగా వైఎస్ఆర్సిపి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఆమదాలవలసలో గల కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతాడ రవి కుమార్ మాట్లాడుతూ రైతులు ఎరువులు అందక అనేక ఇబ్బందులు పడుతు న్నారని, టిడిపి నాయకులు బ్లాక్ మార్కె ట్లో ఎరువులు అమ్ముకుంటు రైతులు ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం అన్నారు. ఇందుకు కూటమి ప్రభుత్వం తగిన మూ ల్యం చెల్లించుకుంటుందని చింతాడ రవికుమార్ అన్నారు. 9వ తేదీన జరుపుతాలు పెట్టిన ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొని విజయ వంతం చేయా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమ దాల వలస మాజీ పిఎ సి ఎస్ అధ్య క్షులు గురుగుబెల్లి శ్రీని వాస రావు, రాష్ట్ర వాలంటీర్ విభాగం కా ర్యదర్శి అత్తులూరి రవి కాంత్, రాష్ట్ర బూత్ కమిటీ సంయు క్త కార్యదర్శి దుంపల శ్యామలరావు, ఆమదా లవ లస టౌన్ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పొన్నా డ చిన్నారావు, జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్య క్షులు కొప్పల ఈశ్వరరావు, సర్పంచులు, వార్డు ఇన్చార్జిలు మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు వెంటాడుతున్న ఎరువులు కొరత

- సక్రమంగా పంపిణీ కానీ ఎరువులు
- ఎరువులు పంపిణీలో అవకతవకలు
- పక్కదారి పడుతున్న ఎరువులు

విశాలాంధ్ర-పలాస-మందస: పలాస నియోజ క వర్గం పరిధిలో ఉన్న పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీ, వజ్రపుకొత్తూరు, పలాస మందస మం డలాల్లో ఆరుగాలం కష్టపడి సమాజానికి తిండి గింజలు ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు ఎరువుల కొరతతో ఆందోళన చెందుతున్నారు. వరి పంట పొలాలకు మరియు ఉద్దానం ప్రాంతంలోని రైతాంగం పండిస్తున్న జీడీ కొబ్బరి తదితర పంట లకు ఎరువులు సకాలంలో దొరకకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రైతుల బా ధలు వినే పరిస్థితిల్లో నాయకులు లేరనేది రైతుల మాట.మునుపెన్నడు ఇటువంటి పరిస్థితి రైతాం గం ఎదుర్కోలేదని తమ పట్ల వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి. మందస మండలంలో వ్యవ సాయ శాఖ నిర్లక్ష్య వైఖరి.. ఎరువులు కొరత వల్ల ఆందోళన చెందుతున్నారు. రైతుల సమస్యలను పట్టించుకోక పోవడం ఎరువులు పంపిణీ పై రైతాంగంలో ఆందోళన నెలకొంది. పలు రైతు సేవా కేంద్రాలను ప్రత్యేకంగా ఎంపిక చేసుకొని ఆయా కేంద్రాల ద్వారా ఎరువులను ఇష్టారా జ్యంగా పంపిణీ జరుగుతుండడం పట్ల అధిక శాతం మంది రైతులకు ఎరువులు దక్కని పరిస్థితి మందస మండలంలో నెలకొంది. మందస మేజరు పంచాయతీ పరిధిలో మూడు రైతు సేవ కేంద్రాలు ఉన్నప్పటికీ ఈ కేంద్రాల ద్వారా ఇప్ప టి వరకు ఒక్క రైతుకు కూడా యూరియా పంపి ణీ జరగకపోవడం విశేషం. ఈ రైతు సేవా కేం ద్రాలకు ప్రభుత్వ పరంగా ఎరువులు పూర్తిగా సర ఫరా లేకపోవడం విచిత్రకరంగా ఉంది. రైతుల కు ప్రభుత్వ పరంగా ఎరువులు సరఫరా లేకపోవ డంతో స్థానికంగా ఉన్న ప్రైవేటు వర్తకులు వద్ద ఎరువులు కొనుగోలు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ ఉద్యోగులే ఉచిత సలహాలు రైతులకు ఇ స్తుండటంపై రైతుల్లో చర్చ జరుగుతుంది. ఇక పోతే ఉద్దానం ప్రాంతంలోని రాంపురం, బేతా ళపురం, లోహరి బంధ, బాహాడపల్లి,దున్నవూ రు,సరియాపల్లి, నారాయణపురం పంచాయతీల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా సరఫరా పూర్తిగా జరగలేదని ఉద్దానం రైతులు పలువురు విలేకరులకు తెలి పారు. బెల్లు పటియా, నరసింగపురం సచివాల యాలు పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా నిబంధనలకు భిన్నంగా పం పిణీ జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ రెం డు కేంద్రాల ద్వారా ఎరువులు సక్రమంగా పం పిణీ జరగలేదని రైతులు అంటున్నారు. ఈ రైతు సేవ కేంద్రాల పరిధిలో వ్యవసాయ భూము లు ఉన్న రైతులైన స్థానిక ప్రజా ప్రతినిధులకే ఎరు వులు అందలేదంటే రైతుల పరిస్థితి ఇంకా ఎలా ఉందో అర్థమవుతుందని వారు అన్నారు. ఈ రెం డు రైతు సేవ కేంద్రాల పరిధిలో ఎరువుల పం పిణీలో అవకతవకలు జరిగినట్టు రైతులు ఆరో పిస్తున్నారు. ఎరువులు కూడా పక్కదారి పట్టి న ట్టు రైతులు చెబుతున్నారు. అలాగే పలాస వజ్ర పుకొత్తూరు మండలాల్లో ఎరువుల కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వ వ్యవసాయ గిడ్డంగుల్లో ఎరువుల కొరత ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికా రులు స్పందించి ఎరువులు కొరత రై తాంగానికి లేకుండా చూడాలని రైతులు కోరు తున్నారు.

ఎర్రముక్కాంలో ఓపెన్ క్విజ్‌పోటీలు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలం ఎర్రముక్కాం ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 28వ తేదీ ఆదివారం వే టూ సక్సెస్ సంస్థ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు సి.హెచ్ దామోదరరావు తెలిపారు. రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలలో పాల్గొనే సభ్యులు ముందుగానే గూగుల్ ఫారం నింపి ఈ నెల 27వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని క్విజ్ కన్వీనర్ బి.మురళి తెలిపారు. రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 11,111 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,777 రూపాయలు, తృతీయ బహుమతి 5,555 రూపాయలు చతుర్ధ బహుమతి 4,444 రూపాయలతో పాటు షీల్డ్స్ కూడా అందజేస్తారని వే టు సక్సెస్ సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేసిన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల మరింత సమాచారం కొరకు 8919605849 మరియు 8186815051 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఆలయ కమిటీ చైర్మన్‌కు అభినందనలు

విశాలాంధ్ర -సోంపేట: పట్టణంలోని శ్రీకోదండ రామ ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ బీన ఆనం ద్‌ను సోంపేటకు చెందిన నింబాషిణి అమ్మవారి ఆల య కమిటీ అభినం దించింది. ఆదివారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆనంద్‌తో పాటు టీడీపీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించబడిన పొందూరు రాజు, పట్టణ టీడీపీ ఉపాధ్యక్షుడిగా నియ మించబడిన దున్న ప్రకాష్‌లకు అభినందించారు. వీరిని దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 విద్యా సంవత్సరంలో 10వ తర గతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం 42 ఏళ్లకు తాము చదువుకున్న పాఠశాలలో ఆత్మీ యంగా కలుసుకున్నారు. తమకు చదువులు నేర్పిం చిన గురువులు దాశరధి, బమ్మిడి సుబ్బారావు , సూర్య నారాయణ, ఫ్రాన్సిస్ మాస్టారులను ఘనంగా సత్కరిం చారు. చిన్ననాటి మిత్రులు కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమానికి హాజరై సందడి చేశారు. స్నేహితులు ఒకరినొకరు కలుసుకొని అలింగనం చేసుకొని యోగ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లిన, ఉద్యోగాలు చేసుకుంటున్న పూర్వ విద్యార్థులు హాజరు కావడం విశేషం. చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాల అందించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న తోటి స్నేహితులను ఆదు కుంటామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఆనందంగా ఉల్లాసంగా గడిపారు. సహచర విద్యార్థి జామి శ్రీనివాస్ కు కళానిధి అవార్డు రావడంతో ఆయనకు తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ వ్యాపారి కె.వి గోపాల్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఎ .సత్య రావు, త్రిపాఠి, సురేష్ కుమార్, పెంట గణేష్, తాలాసు కాంతారావు, యోగే శ్వరరావు, రోనంకి రమణ, అరుణ కుమారి, అనురాధ, ధాత్రి, శైలజ, వసంత తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో అవినీతి విలయతాండవం

దీనిపై ప్రజలకు మాజీ సీఎం జగన్ సమాధానం చెప్పాలి - చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు

విశాలాంధ్ర-రణస్థలం: గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతి విలయతాండవం చేసిందని దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ వారి వరివారం ప్రజలకు జవాబు చెప్పాలని మాజీ మంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు డిమాండ్ చేసారు. ఆదివారం లావేరు పంచాయతీ కేశవరాయపురంలో ఎచ్చెర్ల ఏఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర ను పరామర్శించారు అయనకు ఇటీవల చేతికి శాస్త్ర చికిత్స జరగడంతో ఆయన్ని పరామర్శించారు అనంతరం అక్కడ విలేకరుల సమావేశంలో కళావెంకటరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో ని బుషుకొండను బొడిగుండుగా మార్చి రూ 450 కోట్లు ప్రజాధనం ఖర్చు పెట్టి కట్టిన బవనాలు పేలాస్ లు అంటారా కాద అని అన్నారు అక్కడ వుండే పర్యాటక పాత భవనాలు ద్వారా ఆదాయం వచ్చేది కొట్టి కొత్తగా పేలాస్స్ లు ఎవరు కోసం నిర్మించారో సమాధానం చెప్పాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొత్స సత్యనారాయణలు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ మద్య ఆ భవనాలు పెచ్చులుడి పోవడం పైన నిర్మించిన కంట్రాక్ట్ ర్ ని జైల్లో వెయ్యాలని బొత్స చెప్పారని ఆ కాంట్రాక్టర్ పేరు చెప్పాలని బొత్స కు ప్రశ్నించారు. అవకులు చెవాకులు చెప్పడం మాయ మోసం వైసీపీ కి అలవాటని మీరు ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు అమాయకలు కాదని అన్నారు మీ హయాంలో రైతులు పట్ల సాగునీరు పట్ల కనీసం పట్టించుకోకుండా వ్యవహారించారని ఆరోపించారు పోలవరం హంద్రీనీవా ప్రాజెక్టులను గాలికి వదిలేసి ఇప్పుడు శ్రీరంగా నీతులు వల్లిస్తుంటారా మీకు అధికారం లేకపోతే ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. మహిళలు రైతులు పట్ల ప్రశ్నించె వారిని జైలులో వెయ్యడం అభివృద్ధి సంక్షేమం రాజ్యాంగాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. ఉద్యోగులకు 33 వేల కోట్ల రూపాయలు పిఎఫ్ జీపిఫ్ బకాయిలు పెట్టి కూటమి ప్రభుత్వంపై భారాన్ని పెట్టరాని దుయ్యబట్టారు. 9న రైతులుకోసం యూరియా కోసం వైసీపీ ధర్నా చేస్తామన దం విడ్డురంగా ఉందని అన్నారు. రైతులు పేద బడుగు బలహీన వర్గాలు ఉద్యోగులు అన్ని వర్గాలు అభ్యున్నతికి కోసం ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ విరమంగా పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రబుత్వం కింటాల్ రూ 12 వందలకు కొనుగోలు చేస్తూ ఆదుకుంటుందని చెప్పారు రైతులు కోసం అభివృద్ధి కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి ఉత్తరాంధ్ర నాయకుడు బొత్స కు లేదని అన్నారు. ఈ సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గము టీడీపీ సీనియర్ నాయ కులు ముప్పిడి సురేష్, మాజీ ఏఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మాజీ సర్పంచ్ మాకన శంకర్రావు, మాజీ జడ్పీటిసి ఎన్ త్రానాథ్, కూటమి నాయకులు లంకలపల్లి శ్రీనువాసురావు, దారపురెడ్డి కూర్మరావు, కోరాడ వెంకటరమణ, ఐ వి రమణ, బిక్కువోలు అప్పారావు, లంక రాంబాబు, ఎస్ రమేష్ తదితరులు వున్నారు.

శ్యాంప్రసాద్‌కు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు

విశాలాంధ్ర-సోంపేట:ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి సీనియర్ వైసీపీ నేత, మాజీ సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన శ్యాంప్రసాద్‌రెడ్డి గతంలో పార్టీలో కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడు కావడంతో ఆయనకు సీడాప్ చైర్మన్‌గా వైఎస్ జగన్ గతంలో అవకాశం కల్పించిన విషయం తెల్సిందే. సీడాప్ చైర్మన్‌గా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఆయన గత ప్రభుత్వంలో ఆహర్నిశలు కృషి చేశారు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి జగన్ తీరును రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ చేస్తోన్న కృషిని ప్రజలకు వివరించడంలో తనదైన పాత్రను పోషించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

విద్యుత్ సరఫరా కు అంతరాయం

రణస్థలం విశాలాంధ్ర మండలంలో సోమవారం ఎన్‌హెచ్-16 విస్తరణకు విద్యుత్ లైన్లు మార్చుట నిమిత్తం 33/11 కే వి రణస్థలం విద్యుత్ ఉప కేంద్రంలోని 11 కేవీ రణస్థలం టౌన్ ఫీడర్ పరిధిలో గల జెఆర్ పురం జీఎంఆర్ కాలనీ, కొత్త పెట్రోల్ బంక్ ఏరియా, జగనన్న కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 11 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు మరియు ఆంజనేయస్వామి గుడి, మసీదు తదితర ప్రాంతాలలో ఉదయం 11 గం నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును. కావున వినియోగదారులు సహకరించగలరు. రణస్థలం ఏ ఈ తిరుపతిరావు కోరారు.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాలకవర్గం రద్దు చేసిన హైకోర్టు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం యొక్క పాలక మండలి సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారు రద్దు చేశారని, ఆలయ వంశపారంపర్య శాశ్వత ధర్మకర్త, పొట్నూరు చినవీరభద్ర స్వామి(పెదబాబు) తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాకు తెలియకుండా గత అగస్టు నెల 12వ తేదీన పాలకమండలి సభ్యులు నియామకం జరిగిందని, ఈ విషయమై గౌరవ రాష్ట్ర హైకోర్టులో కేసు వేయగా, పాలక మండలి సభ్యుల నియామకం ఉత్తర్వులు సస్పెండు చేస్తూ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసారని అన్నారు.

జిల్లా గృహ నిర్మాణ సంస్థ జేఏసీ ఏర్పాటు

విశాలాంధ్ర-నరసన్నపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, శ్రీకాకుళం జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆదివారం జే.ఏ.సి ఏర్పాటు చేయటం జరిగింది. జిల్లా గృహ నిర్మాణ శాఖ కు చెందిన ఎం.ఐ.సిలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డి.ఈ.ఓలు సం యుక్తంగా ఏర్పాటు చేసిన జె.ఏ.సి చైర్మన్‌గా, గొల్లంగి రామ కృష్ణ, వర్కింగ్ ప్రెసిండెంట్‌గా, గొల్లంగి యువరాజు, జనరల్ సెక్రటరీగా, కీర్తి అప్పలనాయుడు, ట్రెజరర్‌గా, సారి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 12మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలు రెగ్యులర్ ఏ.ఈలు, యూనియన్ అధ్యక్షుడు, యు.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

రైతులు తక్కువ మొతాదులో ఎరువులు వినయోగించుకోవాలి

విశాలాంధ్ర-హిరమండలం: ఆదివారం జిల్లా పరిషత్ సీఈఓశ్రీధర్ రాజా హిరమండలం గ్రామపంచాయతీ పరిధిలోని శుబలయ కాలనీలో ఎరువులు అందుబాటు కోసం మరియు వాటి వాడకంపై రైతులతో డోర్ టు డోర్ క్యాంపెయిన్లో భాగంగా కలవడం జరిగింది. మరియు రైతులు తీసుకోవాల్సిన ఎరువులు వాడకం మరియు ఎరువులు కోసం రాబోయే కాలంలో ఏ విధంగా వాడాలి ఎక్కువగా వాడటం వల్ల వచ్చే నష్టాలు ఏమిటీ వాటిని తెలియజేయడం జరిగింది. ఎరువులు సంబంధించి ఎటువంటి లోటు లేదని రేపటికి జిల్లాలో 1500 టన్నులు అందుబాటులో ఉంటాయని మిగిలిన 1500 టన్నులు రెండు రోజుల్లో అందుబాటులో ఉంటాయి అని అన్నారు. తదుపరి హిరమండలం సబ్ ఇన్స్పెక్టర్ టి వెంకటేష్ రైతులతో సమావేశమై సమస్యలు ఉంటే తెలియజేయాలని అక్రమ నిల్వలు ఉన్న మేరకు చర్యలు తీసుకుంటామని రైతులకు ఎరువుల ధరలు అక్రమ నిల్వలు సమస్య లేకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సుబలయ కు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుప్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఇటీవల హత్యకు గురైన బంగారం బ్రోకర్, పొట్నూరు వేంకట పార్వతీశం గుప్త కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని సోదరులు, పొట్నూరు మన్మధరావు, గోవిందరావుకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అలాగే హత్యకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు పోలీసు శాఖ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, జామి వెంకటరావు, బోయిన సతీష్, వూణ్ణ వేం కటేశ్వరరావు, పట్నాన నాగేశ్వరరావు, పొట్నూరు శేష గోవిం దరావు పాల్గొన్నారు.

బీవీకే విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: భారతీయ విజ్ఞాన కేంద్రం నం ద్యాల శారద విద్యాలయంలో నిర్వహించిన గణిత విజ్ఞాన మేళా సంస్కృతి మహోత్సవంలో మనే సంస్కృతి పురాణాలపై నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో కవిటి బీవీకే విద్యార్థులు సత్తాచాటారు. ఇందురలో శిశు వర్గంలో బి.లయ, బి. నందిక ప్రథమస్థానం సాధించగా కథ కథనంలో ప్రణీత ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంటు బల్లెడ. కృష్ణారావు, దశప్ప, జానకిరామయ్య, ప్రధానాచార్యులు ఎం.అనిల్, శిరీష, సుహాసిని, జ్యోతి, కృష్ణ కుమార్, డిల్లీరావు, అంజలి, లక్ష్మీ, ఝాన్సీలు విద్యార్థులను అభినందించారు.

స్త్రీ శక్తి విజయోత్సవ సభకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ఒక ఉద్యమ స్పూర్తితో అమలు జరిపారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన నేపథ్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళా శాల మైదానం ముస్తాబవుతుంది. ప్రభుత్వ పథకాల అమలైన తీరును వివరించేందుకు నియోజకవర్గం లోని మహిళలు, డ్వాక్రా సభ్యులు సుమారు 15 వేల మంది మైదానంలో పాల్గొనే విధంగా సన్నహాలు చేస్తున్నారు. కళా శాల మైదానం ఇప్పటికే ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయం కావడంతో యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్ ద్వారా బురద ను తొలగించి క్రషర్ బుగ్గి వేస్తున్నారు. 8వ తేదీ సోమవారం కళాశాల మైదానంలో జరిగే స్త్రీ శక్తి విజయో త్సవ సమావేశం నియోజకవర్గస్థాయి లో జరుగుతుంది. ప్రభుత్వ కార్యక్రమం కావడంతో అన్ని మండలాల అధికారులతో పాటు పార్టీ క్యాడర్ మహిళలను రప్పించేందుకు సన్న హల్ చేస్తున్నారు. ఒక్కో మండలానికి 3000 కి తగ్గకుండా మహిళలను బ్రిడ్జ్ టౌన్ లో ఉన్న పెట్రోల్ బంకు వద్దకు సోమవారం ఉదయం హాజరయ్యేలా చూడాలని కూటమి క్యాడర్ కు ఆదేశాలు జారీ చేశారు. బిజెపి జనసేన తెలుగు దేశం పార్టీలకు చెందిన అన్ని స్థాయిల నాయకులు ఈ కార్య క్రమానికి హాజరై ర్యాలీగా కళాశాల మైదానానికి రావాలని ఎమ్మెల్యే కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో వివ రించారు. స్త్రీ శక్తి పథకం విజయోత్సవం ద్వారా నియో జకవర్గంలో పార్టీ క్యాడర్ బలోపేతంగా ఉందని అధినా యకత్వానికి ఒక సంకేతాన్ని అందించేందుకు క్యాడర్ కృషి చేస్తుంది.